వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 79
బుధవారం | 20 సెప్టెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

## ఎరువుల దుకాణంలో కలెక్టర్ తనిఖీలు



2లో






# 'గ్యారెంటీ' గట్టెక్కించేనా?



**సోనియా కల నెరవేరేనా!**

**ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజల ముందుకు**

**తొలి క్యాబినెట్ లోనే అమలుకు హామీ**

**ఇంటింటికీ చేరవేయడంలోనే తడబాటు**

**గ్రూపు రాజకీయాలతో రచ్చకెక్కుతున్న నేతలు**

**త్రిముఖ పోటీలో కాంగ్రెస్ ఆశలు గల్లంతేనా..?**

తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలనే ఆ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ కల నెరవేరేనా అన్న చర్చ సాగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూడాలనేది తన కలగా ఆమె చెప్పుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఈ సారి ప్రజల మెప్పు పొందాలన్న కృత నిశ్చయంతో కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తోంది. అధికార పగ్గాలు చేపట్టడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఇప్పటికే యావత్ జాతీయ నాయకత్వం తెలంగాణపై ఫోకస్ పెట్టింది. రాష్ట్ర రాజదానిలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించడంతోపాటు విజయ భేరిని సక్సెస్ ఫుల్ గా నిర్వహించారు. అయితే ఈ సభలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఇంటింటికీ చేరవేయడంలోనే ఆ పార్టీ నేతలు తడబడుతున్నారు. గ్రూపు రాజకీయాలతో రచ్చకెక్కుతున్నారు. ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ పార్టీని బజారుకీడుస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో అధికారం అందని ద్రాక్షగా మారుతుందన్న ఆందోళన ఆ పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..




8లో

## నిస్వార్థ సేవే చాంబర్ లక్ష్యం

వజ్రోత్సవాల సందర్భంగా క్రీడా పోటీలు

చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి

ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్, సీపీ

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

వరంగల్ కలెక్టరేట్ ముట్టడి



2లో..



2లో

## మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టండి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్

పోలీస్ శిక్షణ కేంద్రం తనిఖీ

# 'గ్యారెంటీ' గట్టెక్కించేనా?



**సోనియా కల నెరవేరేనా!**

**ఆరు గ్యారంటీలతో ప్రజల ముందుకు**

**తొలి క్యాబినెట్ లోనే అమలుకు హామీ**

**ఇంటింటికీ చేరవేయడంలోనే తడబాటు**

**గ్రూపు రాజకీయాలతో రచ్చకెక్కుతున్న నేతలు**

**త్రిముఖ పోటీలో కాంగ్రెస్ ఆశలు గల్లంతేనా..?**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** మహిళలే టార్గెట్ గా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో త్వరలో జరుగబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్న ఆ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు కీలక హామీలను ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూడాలనేది తన కలగా ఆమె చెప్పుకొచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ సమాజం అంతా కాంగ్రెస్ కు మద్దతుగా నిలవాలని సోనియా పిలుపునిచ్చారు. భారీ ఎత్తున జనాన్ని సమీకరించి విజయభేరి పేరుతో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలోనే ఆరు గ్యారెంటీలు విడుదల చేసి, ఆ కార్డులను ప్రతి ఇంటికీ పంపిణీ చేయాలని నిర్ణయించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి క్యాబినెట్ సమావేశంలోనే గ్యారెంటీ కార్డులో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించింది. సోనియా చేసిన ప్రకటన ప్రజల్లోకి బలంగా చొచ్చుకుపోతోంది.

### కర్ణాటకలో ఐదు..తెలంగాణలో ఆరు..

'కర్ణాటలో ఐదు గ్యారెంటీలు ఇచ్చాం.. తొలి క్యాబినెట్ భేటీలోనే ఐదు గ్యారెంటీలు నిలబెట్టుకున్నాం.. ఇక్కడ మరో అడుగు ముందుకేసి ఆరు గ్యారెంటీలు ప్రకటించాం.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి క్యాబినెట్ భేటీలోనే వాటిని అమలు చేస్తాం'అంటూ ఆ పార్టీ ప్రజల్లోకి చొచ్చుకుపోతోంది. మరో వైపు జాతీయ స్థాయి నేతలంతా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి కార్డుల పంపిణీని చేపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేసిన పథకాలను వివరిస్తున్నారు. క్రమంగా పుంజుకుంటున్న కాంగ్రెస్ కు ఆరు గ్యారెంటీలు కలిసొస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ పథకాలతో కాంగ్రెస్ మైలేజీ పెరుగుతోందని భావిస్తున్నారు.




### ప్రతి ఇంటికి చేరవేయడంలోనే తడబాటు..

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రతి ఇంటికీ చేరవేయాలని ఆ పార్టీ నేతలు నిర్ణయించినా క్షేత్ర స్థాయిలో మాత్రం నాయకులు తడబడుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గాల్లో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు గ్యారెంటీలను ప్రజల ముంగిట నిలిపేందుకు పోటీ పడుతున్నారు. దీంతో ఒక్కో నియోజకవర్గంలో రెండు, మూడు గ్రూపులుగా విడిపోయి ప్రజల్లో పలుచ బడుతున్నారు. గ్రూపు రాజకీయాలతో రచ్చకెక్కుతున్నారు. ఒకరినొకరు బహిరంగంగానే దూషించుకుంటూ పార్టీ పరువును తీస్తున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఆశావహులు బాహాబాహికి దిగుతున్నారు.

### అంతర్గత కుమ్ములాటలు..

కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు పైకి తామంతా ఒక్కటే అని చెప్తున్నప్పటికీ పార్టీలో ఆధిపత్య పోరు, అంతర్గత కుమ్ములాటలు షరా మామూలే అన్నట్లుగా ఉంది. సోనియా గాంధీ హైదరాబాద్ కు వచ్చి వెళ్లిన తర్వాత ఆరు గ్యారెంటీల కార్డుల పంపిణీలోనూ నాయకుల మధ్య పెద్ద ఎత్తున విభేదాలు వెలుగు చూశాయి. వాస్తవంగా టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ ఎవరి నాయకత్వంలో నడుస్తుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి నెలకొంద భావన సీనియర్లలో వ్యక్తమవుతోంది.

### బీఆర్ఎస్‌కు గడ్డు రోజులే..

తెలంగాణలో ప్రధాన పార్టీలైన అధికార బీఆర్ ఎస్ తోపాటు కాంగ్రెస్, బీజేపీలు ఈ సారి అధికారం మాదంటే మాదంటూ ప్రకటించుకుంటున్నాయి. అయితే హ్యాట్రిక్ దిశగా అడుగులేస్తున్న బీఆర్ ఎస్ కు మాత్రం ఈ సారి గడ్డు పరిస్థితులు తప్పవన్న ప్రచారం సాగుతోంది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, పాలమూరు జిల్లాల్లో అనుకున్న సీట్లు గెలువకపోయినా 65 స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేసి మూడో సారి అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే అభ్యర్థుల విషయంలో ఇతర పార్టీలకంటే ముందే జాబితాను ప్రకటించడంతో అసమ్మతి సెగలు పొగలు కక్కుతోంది. టికెట్ ఆశించిన ఆశావహులు బీఆర్ ఎస్ బాస్ కు షాకుల మీద షాకులిస్తున్నారు. దీనికితోడు నియోజకవర్గాల్లో కూడా వ్యతిరేకత మూట కట్టుకున్నారు.

### కాంగ్రెస్ ఆశలు గల్లంతేనా..?

అధికారం కోసం రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. ఎవరి వారు అధికారంలోకి రావడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఈ నేపథ్యంలో త్రిముఖ పోటీ అనివార్యంగా మారనుంది. ఇప్పటికే బీఆర్ ఎస్ పార్టీ తనకంటూ ప్రత్యేక ఓటు బ్యాంకును సంపాదించుకుంది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి కూడా కొంత ఓటు బ్యాంకు ఉంది. అయితే యువతను, నిరుద్యోగులను ఎక్కువగా ఆకర్షిస్తున్న బీజేపీ ఎవరి ఓట్లు కొల్లగొడుతుందో ప్రశ్నార్థకంగా మారింది. బీఆర్ ఎస్ పార్టీకి చెదిన ఓట్లను కొల్లగొడితే అది కాంగ్రెస్ పార్టీకి ప్లస్ గా మారే అవకాశం ఉంది. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఓట్లను చీల్చితే అది బీఆర్ ఎస్ కు ప్లస్ గా మారుతుంది. అయితే త్రిముఖ పోటీలో కాంగ్రెస్ ఆశలే గల్లంతయ్యే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి**

**వరంగల్ కలెక్టరేట్ ముట్టడి**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, అంగన్వాడి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల కోరారు. సెప్టెంబర్ 11 నుంచి అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంలేదని ఆరోపించారు. వరంగల్ జిల్లాలో కూడా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. గత 45 సంవత్సరాలుగా ఐసీడీఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, చట్టబద్ధమైన సౌకర్యములు కల్పించాలని కోరుతూ సమ్మె బాట పట్టారన్నారు. ప్రభుత్వాన్నికి సమ్మె నోటీసులు ఇచ్చి పది రోజులు కావస్తున్నా ఈ ప్రభుత్వం చర్చలకు పిలవకుండా ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్నారని మండి పడ్డారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముట్టడి నిర్వహించామన్నారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముట్టడి అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్రీవాత్సవకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగుల గౌరవ అధ్యక్షురాలు బి.రుక్మిణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, కోశాధికారి వి.లక్ష్మి, ఎల్.అనిత, స్వరూప, రేణుక, సత్యవతి, జ్యోతి, శారద, రహిమ, అరుణ, రాజా, సంధ్య, గున్నాల ప్రభాకర్, ఉపేందర్, సాజీయా, వాణి, దివ్య, యాకూబ్ పాషా, ఎండి మహబూబ్, రాఘవరెడ్డి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్**

**పోలీస్ శిక్షణ కేంద్రం తనిఖీ**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పోలీస్ శిక్షణ కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై అధికారులు దృష్టి సరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులకు సూచించారు. త్వరలో ప్రారంభంకానున్న నూతన స్టైఫండరి పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ దృష్యా మడికొండలోని సిటీ పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సీపీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్యారెక్ లు, తరగతి గదులు, భోజనశాల, మరుగుదొడ్లు, పరేడ్ మైదాన్ని ఆయన పరిశీలించారు. శిక్షణ కేంద్రంలో అవసరమైన ప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికపై మరమ్మత్తులను చేపట్టడంతో శిక్షణా కేంద్రాన్ని ఆహ్లాదకరంగా రూపొందించాలన్నారు. అలాగే నూతన ట్రైనీ కానిస్టేబుల్ లకు శిక్షణ అందించేందుకు అవసరమైన నైపుణ్యం కలిగిన శిక్షకులను ఈ కేంద్రాల్లో నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ రాగ్య నాయక్, ఆర్ ఐ ఉదయ భాస్కర్, ఇన్స్పెక్టర్ రవికుమార్, డీఈ దేవేందర్, మడికొండ ఎస్.ఐ రాజబాబుతో పాటు ఇతర శిక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణంలో కలెక్టర్ తనిఖీలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాజీపేటలోని ఎరువుల దుకాణాలను హనుమకొండ కలెక్టర్ సిక్త పట్నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, స్టాక్ నిల్వలు, బిల్లు పుస్తకాలు, స్టాక్ ఇన్వాయిస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని దుకాణ యజమానులకు సూచించారు. అనుమతుల్లేని నాసిరకం ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంఆర్ పీకే అమ్మకాలు చేయాలన్నారు. డీఏపీని అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. రైతులకు విక్రయించిన ఉత్పత్తులకు సంబంధించి నగదు బిల్లులు ఇవ్వాలన్నారు. దుకాణాల్లో లైసెన్స్ కనపడేలా ప్రదర్శించాలని సూచించారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన బీజేపీ యువజన నాయకులు, మిత్ర యూత్ సభ్యులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు. బీఆర్ఎస్ లో చేరిన వారిలో జి.శ్రీనివాస్, డి.అఖిల్, జి.రాకెష్, సీహెచ్.అఖిల్, జి.శ్రీకాంత్, ఏ.శ్రీకాంత్, వి.విజయ్, ఏ.నవీన్, జి.ప్రదీప్, ఏ. ప్రదీప్, ఏ. సందీప్, జి. నవీన్, ఉన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు చెప్పారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి విజయం కోసం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, గ్రామ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బస్వ వెంకటేష్, మండల నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, కోతి ప్రవీణ్, యాకూబ్ పాషా, వీరన్న, అంజయ్య, కొత్త జలంధర్ రెడ్డి, మండల పార్టీ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేత సురేష్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** హనుమకొండ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ రూరల్ జడ్పీ చైర్ పర్సన్, భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి సమక్షంలో బుధవారం శాయంపేట మాజీ బీజేపీ మండలాధ్యక్షుడు గిద్దమారి సురేష్ భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర దంపతులు భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, శాయంపేట ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, గట్ల కనిపర్తి గ్రామ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఎంపీటీసీ బత్తిని రజిని సత్యం, సూరంపేట గ్రామ సర్పంచ్ బొల్లెడ్ల రజిత, నరసింహులపల్లి సర్పంచ్ త్రిపురాల లక్ష్మి, మండల నాయకులు కొమ్ముల సదానందం, గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కడియం ఫౌండేషన్ చేయూత



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** పేద కుటుంబాల్లో సరస్వతి కటాక్షంతో జన్మించిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం ఆర్థిక సహాయం అందించాలని కడియం ఫౌండేషన్ ను కోరగా తమ వంతు సహాయంగా పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అందించారు. ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన ఎర్ర దిలీప్ ఎంబీబీఎస్ చదువుకు, అదే గ్రామానికి చెందిన ఎడ్ల వంశీ ఇంటర్మీడియట్ కు, ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు వైశాలి( తండ్రి కీ.శే బొడ్డు సురేష్ టీవీ5 రిపోర్టర్) 6వ తరగతి (ఫాతిమా గర్ల్స్ హై స్కూల్ )చదువుకు కడియం శ్రీహరి తన నివాసంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెసరు రమేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోడు కుమార్, పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# ఫలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాటం




### ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి పాలాభిషేకం
### దాస్యం విజయ్ భాస్కర్

**వరంగల్ వాయిస్, కాజీపేట :** పట్టణ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్, మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు దాస్యం విజయ్ భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ కాజీపేట పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్నారన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు పట్టుదలతో ఎంతోమంది మద్దతు కూడగట్టి పోరాటం చేశారన్నారు. ఎమ్మెల్సీ కవిత పోరాటం, కృషి తో కేంద్ర ప్రభుత్వం మహిళ లకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ముఖ్యంగా చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని కోరుకుంటూ ఎమ్మెల్సీ కవితకు మహిళ సోదరిమనులందరికి శుభకాంక్షలు తెలపారు. జిల్లా జాగృతి ఉపాధ్యక్షురాలు పాకనాటి మంజులరావు, నాయిని సరస్వతి, రాధిక, మైముద, కుసుమ, విజయ, పద్మ, రమా, బి.రమా, ఎ.రమా, జెట్టి రామ గద్వాల వెంకటలక్ష్మి, దుప్పటి సీత, బి.రాణి, బి.అరుణ, బి.సరిత, ఎం.సరోజ, జీ .కృష్ణవేణి, డి.సునీత, ఎం.రాధా, ఎ.పద్మ, డి.శోభ, పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమం



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలం కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్–4లో అంగన్వాడి టీచర్ నామాల రజిత పోషణ వారోత్సవాలను పురస్కరించుకొని పోషకాహార విలువలపై గర్భిణీలకు, బాలింతలకు చిన్నారులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమమని తెలిపారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం పండ్లు, ఆకుకూరలు కూరగాయలు, పాలు, గుడ్లు మాంసం చేపలు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. దీని వలన రక్తహీనత లేకుండా సుఖప్రసవం జరుగుతుందని తెలియజేశారు. బరువు తక్కువ పిల్లలు పుట్టడం వలన వారికి ఎలాంటి అనారోగ్యం వచ్చిన తొందరగా కోలుకోలేరని పూర్తి అనారోగ్యానికి గురి అవుతారని తెలియజేశారు. బరువు తక్కువ పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, వారికి అదనంగా ఒక గుడ్డు 100ఎంఎల్ పాలు, బాలామృతం ప్లస్ ఇచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నాట్లు, ప్రతినెల పిల్లల బరువులు తీయించుకొని వారి గ్రోత్ ను తెలుసుకోవాలని తల్లులకు తెలియజేశారు. విటమిన్లు, మినరల్స్ అన్ని రకాల పోషకాలు గల ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయా శ్రీలత, మెడికల్ ఏఎన్ఎంలు యాదలక్ష్మి, స్వాతి, ఆశా వర్కర్ మైస రజిత, సుభద్ర, స్వప్న తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీపీ నేతల రహదారి దిగ్బంధం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ రాష్ట్ర గిరిజన విభాగం ఉపాధ్యక్షుడు రామావత్ నరేష్ నాయక్, సీనియర్ నాయకులు చిలువేరు మహేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి భైరపాక ప్రభాకర్ ఆధ్వర్యంలో హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట ఫాతిమా జంక్షన్ లో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి హనుమకొండ సాంబయ్య మాట్లాడుతూ తెలుగు ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు ప్రజల కోసం పాటుపడిన మహనీయుడు చంద్రబాబు నాయుడు అని, ఆయన్ని అక్రమంగా అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న సైకో జగన్ అని మండిపడ్డారు. తన తండ్రి ముఖ్యమంత్రి ఉన్న హయాంలో లక్షల వేల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన నీపై సీబీసీఐడీ కేసులు, మనీలాండరింగ్ కేసులో 16నెలలు జైల్లో ఉన్నాడని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కక్ష సాధింపు కోసం మీ అధికారాన్ని దుర్వినియోస్తున్నావని జగన్ పై ఫైరయ్యారు. మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్ర ప్రజలు నీకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, ముదిరాజ్ ప్రకాష్, చందు, వీరన్న, మహేష్, సురేష్, నందు, రజనీకాంత్, మహేందర్, మోహన్, సతీష్, రత్నాకర్, దివాకర్, రమేష్, మణికంఠ, రాకేష్, పరమేశు, రఘు, యాదగిరి, రాములు, ప్రతాప్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కేసీఆర్

### పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి అన్నారు. బుధవారం పరకాల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. మార్కెట్ కు వచ్చే రైతులకు అండగా నిలవాలని కోరారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. వ్యవసాయ రంగానికే సీఎం కేసీఆర్ ప్రాధాన్యం ఇచ్చారని, అందులో భాగంగానే రైతన్న సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రజలకు, రైతులకు అండగా ఉండేందుకే బీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశామన్నారు. దేశ ప్రజలు కేసీఆర్‌ను కావాలనుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మార్కెట్, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, రైతులు పాల్గొన్నారు

వరంగల్ వాయిస్ Evening Daily
బుధవారం 20, సెప్టెంబర్ 2023
www.warangalvoice.net

# మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సకాలంలో బిల్లులు రాక మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు అప్పుల పాలవుతూ ఆర్థికంగా మానసిక ఆవేదనకు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి సమస్యల పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, నూనెలు, పప్పుల, కూరల గాయల, గ్యాస్ ధరలు పెరగడంతో వంట కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధర్మల రామ్మూర్తి అధ్యక్షతన హనుమకొండలోని డీఈవో ఆఫీస్ ముందు వందలాది మందితో జరిగిన ధర్నాలో భిక్షపతి పాల్గొని మాట్లాడారు. గత 22సంవత్సరాలు నుంచి మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు కనీస వేతనం అందక వెయ్యి రూపాయల గౌరవ వేతనంతో చాలీచాలని బతుకులతో జీవిస్తున్నారని అన్నారు. పలు సమస్యల పరిష్కారం చేయాలని రెండు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గౌరవ వేతనం రూ.3000 జులై నుంచి ఇస్తున్నామని, అదేవిధంగా పలు డిమాండ్లను చర్చించి పరిష్కారం చేస్తామని సమ్మె విరమించమని తెలపడంతో తిరిగి ప్రభుత్వ విద్యాసంస్థల్లో వంట చేయడం జరుగుతుందన్నారు. కానీ రాష్ట్ర




ప్రభుత్వం ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని, నిర్లక్ష్యం చేసిందని అప్పుల పాలవుతున్నామని, కార్మికులు ఆవేదనతో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం గమనించి చేయాలని వంట కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గతంలో ఉన్న బకాయిలను చెల్లించాలని ప్రతి విద్యార్థికి రూ. 25 మెనూ ప్రకారం చెల్లించాలని, గ్యాస్, కూరగాయలు నిత్యావసర వస్తువులు వంట పాత్రలు ఉచితంగా సరఫరా చేయాలని, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ కార్మికులకు న్యాయంగా ఆదుకోవాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధర్మల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో గడ్డం లలిత, బొంకూర్ ఐలయ్య, లేగ విజయ, దామర కవిత, ఎండీ మస్తాన్, బి.పద్మ, సర్వజన, జనగామ లక్ష్మి, విజయ పాల్గొన్నారు.

## బృందావన్ కాలనీలో అన్నదానం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** నగరంలోని 63వ డివిజన్ లోని బృందావన్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి కాలనీవాసులు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరజాలి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు, కాలనీ పెద్దలకు, కాలనీవాసులు అందరికీ హృదయపూర్వక వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ పెద్దలు సుష్మ, సుంచు మహేందర్, సమ్మయ్య, కనకయ్య, సుధాకర్, సత్యవరం మధుకర్ పాల్గొన్నారు.

## గండ్ర దంపతులను కలిసిన గుర్రం అశోక్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** హనుమకొండ క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ రూరల్ జడ్పీ చైర్ పర్సన్, భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డిలను హనుమకొండ క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా నూతనంగా ఎన్నికైన శాయంపేట మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డితో కలిసి పూల బొకేను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గండ్ర దంపతులు వర్కింగ్ ప్రెసిడెంట్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గుర్రం అశోక్ మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలనూ ప్రజల్లోకి తీసుకెళ్తు మరో మారు బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా పనిచేస్తానని తెలియజేశారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసికట్టుగా ముందుకు సాగుతానని తెలియజేశారు. శాయంపేట ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, గట్లకానిపర్తి గ్రామ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఎంపీటీసీ బత్తిని రజిని సత్యం, ఉప సర్పంచ్ బోడకుంటి సురేష్, సూరంపేట గ్రామ సర్పంచ్ బొల్లెడ్ల రజిత, ఉప సర్పంచ్ పావురాల స్వాతి వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు సూరం మాధవరెడ్డి, నరసింహులపల్లి గ్రామ సర్పంచ్ త్రిపురాల లక్ష్మి, ఉప సర్పంచ్ గోనె నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు నేటి చిలుకయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుతో అగ్రవర్ణాలకే మేలు

### బీసీ మహిళాల్లారా పోరాటానికి సిద్ధం కండి

**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** కేంద్ర క్యాబినెట్ హడావిడిగా మహిళా రిజర్వేషన్ 33శాతం అమోదించి చంకలు గుద్దుకుంటుంది. జనాభా నిష్పత్తి ప్రకారం 50శాతం రిజర్వేషన్ ఇవ్వాలి, కానీ ఓట్ల కోసం మభ్యపెడుతున్నాయని, ఇది బీసీ మహిళలు గమనించాలని తెలంగాణ బీసీ కులాల ఐక్య వేదిక కోరింది. రాజ్యాంగ హక్కులో భాగంగా లేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు నష్టం వాటిల్లిందని, సామాజిక రిజర్వేషన్ జనాభా నిష్పత్తి ప్రకారం ప్రకటన విడుదల చేయాలని, అగ్రవర్ణాలకు ఉపయోగపడే విధంగా ఉందని అన్నారు. దీనిని తెలంగాణ బీసీ కులాల ఐక్య వేదిక తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. దేశంలో కులగణన జరగాలి, అప్పుడే మహిళలకు, బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ చట్టాలు అగ్రవర్ణాలకు ఉపయోగించే విధంగా చట్టాలు చేస్తున్నారని, అగ్రవర్ణాల పార్టీల్లో పని చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల మహిళలు గమనించాలన్నారు. బీసీల్లారా మేలుకోండి, లేదంటే మన తరాలు మోసపోవడం ఖాయమన్నారు. ఇప్పటికైనా మేలుకోని మన హక్కులకై పోరాటం చేద్దామని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిరాజ్ యాదవ్ పిలుపు నిచ్చారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం మండల కార్యదర్శిగా దొంత శ్రీనివాస్ నేత



**వరంగల్ వాయిస్, చిల్పూర్ :** జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం జనగామ జిల్లా చిల్పూర్ మండల కార్యదర్శిగా కృష్ణాజి గూడెం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు దొంత శ్రీనివాస్ నేతను నియమిస్తూ రా ష్ట్ర అధ్యక్షుడు మేడ రాజా బుధవారంఉత్తర్వులు జారీ చేశారు. మండల వ్యాప్తంగా గ్రామ కమిటీ ఏర్పాటు చేస్తూ పద్మశాలి సంఘాన్ని జాతీయ చేనేత ఐక్యవేదికను మరింత బలోపేతం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. తన నియమానికి సహకరించిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతకింది కృష్ణమూర్తి, నియోజకవర్గ గజ్జల దామోదర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగరంగా వైభవంగా పద్మశాలీల బోనాలు



**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లా కేంద్రంలో బుధవారం పద్మశాలి కులస్తులు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. దశాబ్దాలుగా ప్రతి సంవత్సరం సంప్రదాయ పద్ధతిగా వినాయక చవితి పండగ తర్వాత నిర్వహించే బోనాల సందర్భంగా పద్మశాలీ కులస్తులు అందరు ఇంటింటికీ బోనం ఎత్తుకుని పోచమ్మ తల్లులకు మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ పొపా సహాయ కార్యదర్శి మదాసు ఎల్లయ్య, జనగామ పొపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్, చింతకింది హరి, దూడక నవీన్, గడ్డం రమేష్, ప్రభాకర్, బూరెల వెంకటేష్, పిట్టల రవీందర్, గర్ధస్ సంతోష్, అమంచ రమేష్, లోక విఠల్, బూరెల సంతోష్, మదాసు శ్రీకాంత్, మదాసు రాజు, అందే సోమనర్సయ్య, అందే సంపత్, బూరెల సమంత్, చింతకింది నవీన్, గుండా శ్రీనివాస్, దూడక ఆంజనేయులు, మండల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వీసీ చేతిలో కీలుబొమ్మలుగా డీన్లు



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీలోని పీహెచ్ డీ కేటగిరి–2కు సంబంధించిన ప్రశ్నాపత్రాలను డిపార్ట్ మెంట్ల డీన్లతో సంబంధం లేకుండా తయారు చేయించారని, అప్పుడు డీన్లు ఎవరూ మాట్లాడలేదని విద్యార్థి జేఏసీ మండిపడ్డారు. అదేవిధంగా ఇంటర్వ్యూల సందర్భంగా బయట నుంచి సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ పేరుతో డీన్లకు సంబంధం లేని వారిని తీసుకొచ్చి కూర్చుండబెట్టినప్పుడు మీ పారదర్శకత ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. నేడు అనేక అక్రమాలకు అవకతవకలకు పాల్పడ్డారని దానిపై న్యాయ విచారణ జరిపించాలని గత 15 రోజులుగా న్యాయపోరాటం చేస్తున్న విద్యార్థులపై అవాకులు ,చెవాకులు పేలుతూ రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్న యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్, ఇతర పాలన అధికారులు మీ పారదర్శకతను నిరూపించుకోవడానికి రిటైర్డ్ ప్రొఫెసర్ల తో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసి బహిరంగ చర్చను జరపడానికి అక్రమాలను నిగ్గు తేల్చడానికి ముందుకు రావాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ కోరింది. మొత్తం క్యాటగిరి–1, కేటగిరి–2 అడ్మిషన్లపై ఎంతమందికి రెగ్యులర్, ఎంతమందికి పార్ట్ టైం పీహెచ్ డీల అడ్మిషన్లు కల్పించారో వాటిపై యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్లు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఐక్యతను దెబ్బతీసి మీ అక్రమాలు కప్పిపుచ్చుకోవడానికి విద్యార్థి ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించడానికి వీసీ చెంచాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని అందరూ గమనిస్తున్నారని, మొత్తం ఆధారాలతో సహా త్వరలోనే విద్యార్థులు ముందు మీ బండారాన్ని బయట పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రి, పీడీఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇడంపాక విజయ్ కన్నా, కేయూ జాక్ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్, ఏబీవీపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంబాల కిరణ్, పీడీఎస్ యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకట్ రెడ్డి, టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్ కుమార్, ఏబీవీపీ కేయూ ఇంచార్జ్ నిమ్మల రాజేష్, ఎన్ఎస్ యూఐ కేయూ ఇంచార్జ్ పాషా పాల్గొన్నారు.

## కళ్యాణ మండపాల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వివాహాలు జరిగే మండపాల్లో వధువు, వరుడికి ఏర్పాటు చేసిన గదుల్లో ఉన్న బ్యాగుల్లో బంగారు అభరణాలు, డబ్బు చోరీలకు పాల్పడిన నిందితుడిని సీసీఎస్, కేయూసీ, సుబేదారి పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రెండు లక్షల పదివేల రూపాయల విలువగల ఇరువై గ్రాముల బంగారు, 58గ్రాముల వెండి ఆభరణాలతో పాటు, పదమూడు వేల రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టు సంబంధించి సీసీఎస్ ఇన్ స్పెక్టర్ శంకర్ నాయక్ వివరాలను వెల్లడిస్తూ వరంగల్ పట్టణం కరీమాబాద్ ప్రాంతానికి వెల్దంది గౌరీ శంకర్ (44) రోజు కూలీగా పనిచేస్తూనే వచ్చిన డబ్బులతో మద్యం సేవిస్తూ జల్సాలకు అలవాటు పడ్డాడు. తన జల్సాలకు అవసరమైన డబ్బును సులువుగా సంపాదించడం కోసం నిందితుడు చోరీ మార్గాన్ని ఎంచుకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు చోరీలు చేసేందుకు వివాహాలు జరిగే కళ్యాణ మండపాలను టార్గెట్ చేసుకున్నాడు. ముందుగా నిందితుడు కళ్యాణ మండపానికి అతిథిగా హజరై పరిచయస్తుడిగా అందరితో పలకరిస్తూ అదును చూసి వధువు, వరుడు బసచేసే గదుల్లోకి చొరబడి అందులో ఉన్న పెండ్లికి సంబంధించిన వ్యక్తుల బ్యాగుల్లో ఉన్న బంగారు అభరణాలు, డబ్బు చోరీ చేసేవాడు. ఈ తరహాలో నిందితుడు గత మార్చి 3న కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో, ఈ నెల 3న సుబేదారిలో పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్యాణ మండపాల్లో చోరీకి పాల్పడ్డాడు. క్రైమ్ పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఈ చోరీలపై దర్యాప్తు చేపట్టిన అధికారులు ప్రస్తుతం పోలీసుల వద్ద ఉన్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిందితుడిని కేయూసీ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు పాల్పడిన దొంగతనాలను అంగీకరించాడు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీసీఎస్ ఇన్ స్పెక్టర్ శంకర్ నాయక్, కేయూసీ ఎస్ఐ విజయ్ కుమార్, సీసీఎస్ ఎస్ఐ యాదగిరి, ఏఏఓ సల్మాన్ పాషా, ఏఎస్ఐ గోపాల్ రెడ్డి, హెడాకానిస్టేబుళ్లు రోషన్ అలీ, జంపయ్య, కానిస్టేబుళ్లు శ్రీకాంత్ నజీర్, చంద్రశేకర్, శ్రీనివాస్, సదానందం, ఐటీ కోర్ సిబ్బంది నగేష్, ప్రవీణ్ ను పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు.

# బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చిరుధాన్యాలతో వండిన ఆహార పదార్థాలను భుజించినట్లయితే బాలింతలు గర్భిణీలు పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఉర్సులోని సీఆర్‌సీ సెంటర్‌లో కరీమాబాద్ అంగన్వాడీ సెక్టార్ సూపర్ వైజర్ మాధవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. నేడు అంగన్వాడి కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఆహార పదార్థాలను వినియోగించుకున్న వారందరూ ఆరోగ్యంగా క్షేమంగా ఉంటున్నారన్నారు. గతంలో పుట్టిన బిడ్డలు సరైన బరువులు లేకుండా పుట్టడం వలన అనేకమంది శిశువులు మరణించారన్నారు. నేటి రోజులలో ప్రతి బిడ్డ ఎక్కువ బరువుతో పుడుతూ ఆరోగ్యంగా ఉంటున్నారన్నారు. గతంలో ఆడపిల్ల పుడితే కుటుంబం అంతా దుఖసాగరంలో ఉండేవారని, నేటి రోజులలో ఆడపిల్ల పుడితే సంతోషపడుతున్నారన్నారు. సీఎంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల కుటుంబం అంతా ఆనందంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామిలు పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో తమ పిల్లలను చిన్నప్పుడే చేర్పించినట్లయితే ఆహారపు అలవాట్లతో పాటు క్రమశిక్షణ అవడుతున్నారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్సుకరమన్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ విశ్వజ మాట్లాడుతూ చిన్నపిల్లలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం భుజించినట్లయితే ఆరోగ్యంగా ఉంటారని, ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే డాక్టర్లను సంప్రదించి వైద్యం పొందాలన్నారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రసాన చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాధవి, డీసీ కార్తీక్, డీహెచ్ఈడబ్ల్యూ పావనిలతో పాటు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థలో మార్పులు చేపట్టాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోట్రాఫిక్ జామ్ రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో మూడు సిగ్నల్ కేంద్రాల ఏర్పాటు చేస్తే, ఇందులో కేవలం రెండు సిగ్నల్ సెంటర్స్ మాత్రమే పని చేస్తున్నాయి. బస్టాండ్ సెంటర్ లోనిది, మహబూబాబాద్ క్రాస్ లో ఉన్న అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న రెండు సిగ్నల్స్ మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ మూడు సిగ్నల్ కేంద్రాలలో ప్రధానమైనది బస్టాండ్ కేంద్రంలో ఉన్న సిగ్నల్ సెంటర్ కాబట్టి, ఆ సిగ్నల్ పాయింట్ లో రెడ్ సిగ్నల్ ని, దాదాపు ఒక నిమిషం పాటు ఆన్ లో ఉంచితే, గ్రీన్ సిగ్నల్ అర నిమిషం మాత్రమే వెహికిల్ వెళ్లేందుకు సమయాన్ని ఇవ్వడంతో సిగ్నల్ వద్ద నిలిచి ఉన్న వెహికల్ లో 25 శాతం కూడా పాస్ అవుట్ కాకపోవడంతో వాహనాలన్నీ బారులు తీరుతున్నాయి. దీనికి తోడు పనికిమాలిన సహస్ర కాలువలు తోడయ్యాయి. కనీసం గ్రీన్ సిగ్నల్ ని ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థ వారు ఒక నిమిషం పాటు గ్రీన్ సిగ్నల్ ని ఆన్ లో ఉంచితే వాహనాలు బారులు తీరకుండా వెంట వెంటనే అవుట్ పాసింగ్ అవుతాయని వాహనదారులు కోరుకుంటున్నారు. తొర్రూరుని మునిసిపాలిటీ కేంద్రంగా, డివిజన్ గా చేసి సుమారు మూడు సంవత్సరాలయినప్పటికీ రోడ్డు విస్తరణలో ఆర్ అండ్ బీ అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ సిగ్నల్ కు సంబంధించిన పోలీసు యంత్రాంగం, సహస్ర కాలువల మరమ్మతు సంబంధించి మున్సిపాలిటీ గానీ, ఆర్ అండ్ బీ అధికారులు గానీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# సంపత్ రావు కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, రేగొండ :** భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పిన్నింటి సంపత్ రావు కుటుంబాన్ని బుధవారం బీజేపీ నాయకుడు మురళీధర్ రావు పరామర్శించారు. సంపత్ రావు తల్లి పిన్నింటి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మురళీధర్ రావు తమ నాయకులతో కలిసి సంపత్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి కీర్తి రెడ్డి కూడా లక్ష్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మురళీధర్ రావు కీర్తి రెడ్డి వెంట పార్టీ నాయకులతో పాటు పరకాల బ్రాంచ్ కి చెందిన ఎల్ఐసీ ఏజెంట్లు వడ్లకొండ భాస్కర్, నామాల రమేష్, వేములపల్లి కుమారస్వామి, రాయరాకుల కొమురయ్య, బాలిని తిలక్, ఐలి శ్రీనివాస్ తదితులు పాల్గొన్నారు.

# నాపై ఆరోపణలు చేయడం సరికాదు

## చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పరువు నష్టం దావా కేసులో భాగంగా బుధవారం అదాలత్ లోని హనుమకొండ జిల్లా కోర్టుకు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై వారి వాంగ్మూలం ఇచ్చారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ హనుమకొండ నయీంనగర్ లోని పెద్ద నాలా పై చైతన్య డిగ్రీ కళాశాల యాజమాన్యం అక్రమ నిర్మాణం చేసిందన్నార. 2016 సెప్టెంబర్ లో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా అక్రమంగా కట్టిన ఈ నిర్మాణాల వలన ప్రవహించే నీరు అంతా నయీంనగర్ లో లోతట్టు ప్రాంతాలలోనీ ఇళ్లలో చేరాయన్నారు. కళాశాల నాలాలపైన అక్రమ నిర్మాణాలు కట్టడం వల్ల పక్కనే ఉన్నటువంటి ఇండ్లలోకి మురుగునీరు చేరి వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నాలాలపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించి నీరు నాలాల గుండా ప్రవహించే విధంగా చూడాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు అందరితో కలిసి నాలాల పర్యవేక్షణకు వెళ్లడం జరిగిందని, ఆ సమయంలో చైతన్య డిగ్రీ కాలేజీ యజమాని పురుషోత్తం రెడ్డి ఉద్దేశపూర్వకంగా నాపై తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ పై, నాపై దుర్భషలడారని తెలిపారు. న్యాయస్థానంపై పూర్తి నమ్మకంతో ఈ తప్పుడు ఆరోపణలపై పురుషోత్తం రెడ్డిపై ఆ రోజున పరువు నష్టం దావా వేశానని, నేడు హనుమకొండ జిల్లా కోర్టులో జడ్జికి సాక్షాధారాలు అందించడం జరిగిందన్నారు. అక్టోబర్ 3న మళ్లీ కోర్టుకు హాజరుకావాలని జడ్జి సూచించారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారే ఇలా నాలాంటి ప్రజా ప్రజాప్రతినిధులపై తప్పుడు ఆరోపణలు చేయడం చాలా బాధాకరమని అన్నారు. ప్రజల కోసం పోరాడేటువంటి నన్ను ఇలా అనడం భావ్యం కాదన్నారు.

# భూమయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో అమరజీవి కామ్రేడ్ పరికరాల భూమయ్య సంస్మరణ సభ పరకాల డివిజన్ కార్యదర్శి నీల రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ హాజరై మాట్లాడారు. కామ్రేడ్ పరికరాల భూమయ్య ఎంసీపీఐ (యూ)పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా, హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, నేరేడుపల్లి మాజీ ఎంపీటీసీగా గత 40సంవత్సరాలుగా ఓంకార్ బాటలో ప్రయాణం చేస్తూ, తన బాల్యంలోనే పేద ప్రజల పక్షాన తనదైన శైలిలో పెత్తందారులకు వ్యతిరేకంగా పనిచేశారన్నారు. తన తండ్రి హత్య గావించబడినప్పటికీ కడు పేదరికంలో రజక వృత్తిని కొనసాగిస్తూ కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై అణగారిన ప్రజల పక్షాన పని చేసిన నాయకుడని కొనియాడారు. అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా అనునిత్యం పేద ప్రజల ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం పరితపిస్తూ సాధనపల్లి, కాట్రపల్లి, పత్తిపాక, నేరేడుపల్లి, తదితర గ్రామాలలో సర్వేలు చేసి ఎమ్మార్వో, కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లిన పోరాటయోధుడు ఆయన అని అన్నారు. మీ ఉద్యమ స్ఫూర్తి మాకు ఎప్పటికీ ఆదర్శమని, మీ త్యాగాన్ని, ఆశయాన్ని వృధా కానివ్వమని కాయలమద్ది అశోక్ ఓంకార్ అన్నారు. అదేవిధంగా ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ భూమయ్య చిన్నప్పటి నుంచి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ ఉన్నారని, భూమయ్యను పోలీసులు తప్పుడు కేసులలో ఇరికించి పోలీస్ స్టేషన్లో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసినా భయపడకుండా ప్రజల కోసం నిరంతరం పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి, గోనె కుమారస్వామి, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఏన్ రెడ్డి, హంస రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దారపు రమేష్, మంద రవి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి కర్ర రాజిరెడ్డి, కుసుంబా బాపూరావు, గుండే బోయిన చంద్రయ్య, నాగెల్లి కొమరయ్య, జిల్లా కమిటీ సభ్యులు భద్రయ్య, ఉస్మాన్ బుచ్చయ్య, శ్రీనివాసరావు, రమేష్, తిరుపతి, కిషన్, రాజేశ్వరరావు, ప్రభాకర్ రావు, దామ సాంబయ్య, ఇస్మాయిల్, నాగరాజు, ఇందు తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాలతో ఒకరి హత్య

## ఇద్దరికి గాయాలు, పరిస్థితి విషమం
## నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండలంలోని కాళేశ్వరంలో ఈశ్వర్ మామ అయిన పట్టి రాములుది వీఆర్ఏ ఉద్యోగం వారసత్వంగా ఈశ్వర్ భార్యకు రావలసి ఉండగా పట్టి మల్లేష్ కోర్టు ద్వారా వీఆర్ఏ ఉద్యోగాన్ని వీరికి దక్కకుండా చేశారు. భూతగాదాల విషయంలో నారా ఈశ్వర్ కు, పట్టి మల్లేష్ కు గత 15 సంవత్సరాల నుంచి గొడవలు జరుగుతున్నాయి. పలుమార్లు పంచాయతీలు కూడా జరిగాయి. ఈ క్రమంలో 18న ఉదయం సుమారు 7:30 ప్రాంతంలో కాళేశ్వరం సెంటర్ చంద్రశేఖర్ రెడ్డి కిరాణం షాప్ దగ్గర నారా ఈశ్వర్ కూర్చుని ఉండగా పట్టి మల్లేష్ సెంటర్ నుంచి కిరాణం షాపు వద్దకు రాగా అతనితో నువ్వు మా ఇంటికి వచ్చి గొడవపెట్టావట అని ఈశ్వర్ అడగగా ఇద్దరి మధ్యన మాట మాట పెరిగి ఒకరినొకరు తిట్టుకొని కోపంతో ఈశ్వర్ చేతిలో ఉన్న కర్రతో పట్టి మల్లేష్ ను చేతి పై కొట్టాడు. అంతలోనే అక్కడే ఉన్న లేతకారి రమేష్ వాళ్లను విడిపించి వెళ్లిపొమ్మని చెప్పారు. పట్టి మల్లేష్ తిట్టుకుంటూ తన ఇంటికి వెళ్లిపోయి వెంటనే అతని కొడుకు హరీష్, భార్య పోషక్కలను వెంట తీసుకొని వచ్చి మళ్లీ ఈశ్వర్ తో గొడవ చేస్తుండగా ఈ విషయం తెలిసిన ఈశ్వర్ అత్త పట్టి వెంకటమ్మ కూడా కట్టెలు పట్టుకొని వచ్చి వీళ్లను పట్టి మల్లేష్, పోషక్క, హరీష్ లను కర్రలతో తలపై, శరీరంపై కొట్టగా బాగా దెబ్బలు తగిలి రక్తగాయాలతో పడిపోయాడు. పట్టి వెంకటమ్మ, నారా ఈశ్వర్, ఒక మైనర్ బాలుడు ఇంటికి వెళ్లి పోయారు. గాయాలతో పడిపోయిన వారిని అక్కడ ఉన్నవారు అంబులెన్సులో తీసుకొని మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆ తర్వాత మెరుగైన చికిత్స గురించి వెంటనే వరంగల్ ఎంజీఎంకు తరలించగా పట్టి మల్లేష్ అదే రోజు చికిత్స పొందుతూ చనిపోయాడు. అతని కొడుకు పట్టి హరీష్, పోషక్కలు ప్రాణాపాయ స్థితి లో ఉన్నారు. బుధవారం పోలీసులు నారా ఈశ్వర్, పట్టి వెంకటమ్మ, ఒక మైనర్ బాలుడు లను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు. అనంతరం మహదేవపూర్ సీఐ టి.కిరణ్ తన సిబ్బంది ఎస్సై లక్ష్మణరావు, కానిస్టేబుల్ లు రమేష్, బాల్ సింగ్, గౌస్, శ్యామ్, ధనుంజయ్, అన్వేష్, హొంగార్డు తిరుపతిలను అభినందించారు.

# జర్నలిస్టు రోజనాల శ్రీనివాస్‌కు సన్మానం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రోజనాల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పీఐబీ నిర్వహించిన ప్రెస్ టూర్ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఆయన్ని బుధవారం డీపీఆర్ఓ, జర్నలిస్టులు డీపీఆర్వో కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రెస్ టూర్లతో జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం మెరుగు పడుతుందన్నారు. ఇలాంటి ప్రెస్ టూర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతాయని అన్నారు. రోజనాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రెస్ టూర్ లో పీఐబీ కార్యాలయంతో పాటు మహారాష్ట్ర సచివాలయం, రాజ్ భవన్, సెంట్రల్ రైల్వే, కొంకణ్ రైల్వే కార్యాలయాలతో పాటు ఆర్బీఐ, బీఎస్ఈ, ఎన్ఎస్ఈ, స్వయం పూర్ణ గోవా మిషన్ పథకాల పరిశీలన, డిజటల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కున్బీ చీరల తయారీ కేంద్రం, పనాజీ వ్యర్థ పదార్థాల నిర్వహణ ప్రాజెక్ట్, రోడ్ల విస్తరణ కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని అన్నారు. పీఐబీ అధికారులు డా మానస్ కృష్ణ కాంత్, శివచరణ్ రెడ్డి, గౌతమ్, మహేశ్వరం మహేంద్ర, తోటి



జర్నలిస్టులు సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తోట సుధాకర్, నల్లాల బుచ్చిరెడ్డి, కంకణాల సంతోష్, అంతడుపుల శ్రీనివాస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీకేఎం కళాశాలలో శ్రమదానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ సీకేఎం కళాశాల ఎన్సీసీ పదో తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో ఇండియన్ స్వచ్ఛ లీగ్ ప్రోగ్రాంలో భాగంగా కళాశాలలో శ్రమదానం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శశిధర్ రావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, మన చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు మన ఆరోగ్యం కూడా బాగుంటుందని, కాబట్టి మనం నివసించే ఇంటిని, ఇంటి పరిసరాలను, అలాగే చదువుకునే కళాశాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి, లైబ్రేరియన్ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, రమేష్ మరియు సుమారు 70మంది ఎన్సీసీ క్యాడేట్లు పాల్గొన్నారు.

## ఆలిండియా పోలీస్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పోలీస్ అధికారులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తున్న అదనపు డీసీపీ సంజీవ్ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ యం.జితేందర్ రెడ్డి త్వరలో జరగబోయే ఆలియాండియా పోలీస్ బ్యాడ్మింటెన్ పోటీలకు అర్హత సాధించారు. ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీస్ బ్యాడ్మింటెన్ క్రీడల్లో అదనపు డీసీపీ సంజీవ్, ఏసీపీ జితేందర్ రెడ్డి యాబై సంవత్సరాల డబుల్స్ విభాగంలో ఫైనల్స్ లో విజయం సాధించి ఆలిండియా పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఇరువురు పోలీసు అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం అభినందించడంతో పాటు రాబోవు అలిండియా పోటీల్లో విజయం సాధించాలని ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.

## ఉన్నతి శిక్షణను ఉపాధ్యాయులు అమలు చేయాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** కురవి మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో డీఈఓ రామారావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 10వ తరుగతి విద్యా బోధనపై సమగ్ర పరిశీలన చేసి ఉపాధ్యాయులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. సమయానుకలంగా విద్యాబోధన పూర్తి చేయాలని, పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఉపాధ్యాయుల బృందం సమిష్టి కృషి చేసి హాజరుశాతాన్ని పెంచాలని సూచించారు. అకాడమిక్ క్యాలెండర్ ను ప్రతి ఉపాధ్యాయుడు తప్పక అనుసరించి పదో తరగతిపై ప్రతినెలా సమీక్ష చేసి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఇటీవలే పూర్తి చేసిన ఉన్నతి శిక్షణను తూచ తప్పకుండా పాటించి పాఠశాలలో అమలు చేసి ప్రతి తరగతిలో విద్యార్థుల సామర్థ్యాలను సాధించి పదో తరగతి 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం దిశగా పయనించాలన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులు కిస్తు, వెంకన్నను అభినందించారు. ఇంచార్జి హెచ్ఎం వహిద్, టీచర్లు అనిత, గిరిజ, ప్రభాకర్, భిక్షపతి, దమోదర్, శ్రీధర్, మల్లిఖార్జున్ తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా సాయి చంద్ జయంతి



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ కళాకారుడు, ప్రముఖ గాయకుడు స్వర్గీయ సాయి చందు జయంతి కార్యక్రమం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీనివాస్ నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ సాయిచంద్ తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో తెలంగాణ సమాజాన్ని ఏకతాటిపై తీసుకువచ్చాడని అన్నారు. ఆయన మరణం తెలంగాణ యావత్ ప్రజలకు తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి, చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, నవీన్, బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** మున్సిపాలిటీలో సీఎస్ఐ చర్చ్ ఎస్సీ కాలనీ అంగన్వాడీ సెంటర్ 3,4 లలో పోషణ మాసం కార్యక్రమం నిర్వమించారు. ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ హాజరై గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, అంగన్వాడీ టీచర్లు ఎం.భాగ్య, ఓ.ఎలిజబెత్, ఆయాలు శారద, సమ్మక్క పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగపై పీడీ యాక్ట్




**వరంగల్ వాయిస్, మడికొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. కడప జిల్లాకు చెందిన అంటగిరి రాజు అలియాస్ నాగరాజ్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులను మడికొండ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ వేణు బుధవారం చర్లపల్లి కారాగారంలో అందజేశారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు ఈ సంవత్సరం మార్చిలో తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడటం, నిందితుడిని మడికొండ పోలీసులు గత నెల 10న అరెస్ట్ చేసి సుమారు ఏడు లక్షల విలువ గల 103 గ్రాముల బంగారు, 824 గ్రాముల వెండి ఆభరణాలు, 19 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## సర్పంచ్ శ్రీపతిబాపుకు సన్మానం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు సాధించినందుకు అభినందన పూర్వకంగా గ్రామస్థులు సర్పంచ్ శ్రీపతిబాపు ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల పెద్దలు, మాజీ ఎంపీటీసీ చిల్ల కుమార్, లింగాల కోటేష్, చింతకుంట్ల సతీష్, చేకుర్తి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**వరంగల్ వాయిస్, పరకాల :** త్వరలో జరగబోయే ఎన్నికలలో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళిలు ధీమా వ్యక్తం చేశారు. పరకాల గడ్డపై కాంగ్రెస్ పార్టీ కంచుకోటని, పార్టీ ముఖ్య నేతలు కలిసి పనిచేసే మా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బలంగా ఉన్నారని, వారి కృషి ద్వారానే పరకాలలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుతుందన్నారు. తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ జెండా పరకాల గడ్డపై రెపరెపలాడించడమే మా లక్ష్యమన్నారు. అందుకోసం మా శాయశక్తుల పరకాల నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడాలని కోరారు. 100రోజులు కష్టపడితే అధికారం కాంగ్రెస్ పార్టీ చేపడుతుదని, కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రక్కకు పెట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు పథకాలను అమలు చేస్తుందని తెలియజేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ,2500/లు, గ్యాస్ సిలిండర్ రూ.500/కి, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా క్రింద రైతు బంధు ఎకరానికి రూ 15000లు, కౌలు రైతులకు కూడా వర్తింపు, రైతు కూలీలకు సంవత్సరానికి



రూ.12,000, వరి పంటకి క్వింటాకు రూ.500, ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి రూపాయలు పది లక్షల సాయం, ఉద్యమకారుల కుటుంబానికి 240 చ.గజాల స్థలం, ఇంటి నిర్మాణం, గృహ జ్యోతి -ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, వికాసం -విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ , చేయూత కింద నెలకు రూ.4000 చొప్పున పింఛను, రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, బీమా, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హామీలు అన్నింటిని అమలుపరుస్తుందని తెలిపారు.

## నేను కూడా అలా అనుకోలేదు



సమంత తాజాగా తన ప్రస్తుత పరిస్థితి, ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి చెప్పింది. ఇక యువతకు సందేశాన్ని ఇచ్చే ప్రయత్నం చేసింది. తన జీవితంలో పాటించే మూడు సూత్రాలను తెలిపింది. నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు సమంత ఇచ్చిన సమాధానాలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇవన్నీ ఒకెత్తు అయితే.. తన ఫ్రెండ్ వెన్నెల కిషోర్‌కు లవ్యూ ఫర్ ఎవర్ అంటూ చెప్పిన విషెస్ హాట్ టాపిక్ అవుతున్నాయి. నెక్స్ట్ ప్రాజెక్ట్ మీద ఇంకా ఎలాంటి ప్లాన్స్ లేవు.. ఇంకా ఏదీ ఫిక్స్ కాలేదు.. కానీ చాలా సెలెక్టివ్‌గా చేస్తాను.. సమంత పాటించే మూడు సూత్రాలు ఇవేనట. ఏం జరిగినా దాని నుంచి బయటకు రావాలి.. ప్రశ్నించడం మానేయాలి.. ఏం జరుగుతుందో అదే జరుగుతుంది.. నిజాయితీ, సత్యం అనే వాటితో ముందుకు వెళ్లాలి అనే వాటిని సమంత పాటిస్తుందట. యూత్ తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా ఉండేందుకు ఏమైనా సలహాలు, సూచనలు ఇవ్వండి అని సమంతను ఓ నెటిజన్ అడిగారు. నేను వారిని తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా కాపాడగలను అని అనుకుంటున్నాను.. అయ్యో ఇక నా జీవితం ఇంతే.. అంతా అయిపోయింది దేవుడా? అని బాధపడుతుంటారు.. కానీ అది మీకు జరిగి నష్టం కానే కాదు.. అలాంటప్పుడే మీ జీవితం స్టార్ట్ అయినట్టు.. మీరు వెళ్లే దారిలో ఎన్నో అడ్డంకులు, కష్టాలు వస్తాయి.. తప్పవు.. వాటిని ఎదుర్కోవాల్సిందే.. వాటిని ఎదుర్కొనే తరుణంలో మీరే స్ట్రాంగ్ అవుతారు.. అంత శక్తి మీలో ఉందని కూడా మీరు తెలుసుకోలేరు.. నాక్కూడా అదే జరిగింది.. 25 ఏళ్లకు నేను ఇలా వస్తాను అని నిలబడతాను అని అనుకోలేదు.. నా జీవితంలో జరిగిన పరిస్థితులను ఎదుర్కొన్నాను.. నేను ఇంత స్ట్రాంగ్‌గా, ధైర్యంగా ఒకప్పుడు ఉండేదాన్ని కాదు.. జీవితమంటే అదే అంటూ సమంత చెప్పుకుంటూ పోయింది. ఇక సమంత తన ఫ్రెండ్ వెన్నెల కిషోర్‌కు లవ్ యూ ఫర్ ఎవర్ అంటూ విషెస్ చెప్పిన పోస్ట్ కూడా వైరల్ అవుతోంది.

## కండ్లన్నీ ఆమె మీదనే..!



ప్రముఖ పారిశ్రామిక వేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ గణేశ్ చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారని తెలిసిందే. అంబానీ కుటుంబానికి ముఖ్యంగా సినీ ఇండస్ట్రీతో మంచి అనుబంధం ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తన ఇంట ఏదైనా వేడుక జరిగితే బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌తోపాటు వివిధ సినీ పరిశ్రమలకు చెందిన హీరోహీరోయిన్లు, ఇతర ప్రముఖులకు ఆహ్వానం అందిస్తుంటారు. ఈ వేడుకల్లో సినీ ప్రముఖులు సందడి చేశారు. అంబానీ ఇంట గణేశ్ చతుర్థి వేడుకల్లో ఆయా ఇండస్ట్రీకి చెందిన హీరోహీరోయిన్లు సందడి చేశారు. ముఖ్యంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నా ఈ వేడుకల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కెమెరా కండ్లన్నీ చీరకట్టులో క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో సింగిల్‌గా వెళ్తున్న రష్మిక మందన్నాపైనే పడ్డాయి. రష్మికా జీ అంటూ మీడియా సిబ్బంది ఈ బ్యూటీని తమ కెమెరాల్లో బంధించేందుకు పోటీ పడ్డారు. ఇప్పుడీ విజువల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.






## అప్పుడు అలా మోసపోయాడా..?

టాలీవుడ్ కింగ్ నాగార్జున నటించిన మన్మథుడు సినిమాకు ప్రత్యేక స్థానం ఉంటుంది. నాగ్ నటించిన చిత్రాల్లో ఎన్నో ఎవర్ గ్రీన్ క్లాసిక్ హిట్స్ ఉంటాయి. అందులో మన్మథుడు కూడా ఉంటుంది. రీసెంట్‌గానే మన్మథుడు సినిమాను మళ్లీ థియేటర్లో రిలీజ్ చేశారు. మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది. థియేటర్లు హౌస్ ఫుల్ అయ్యాయి. వింటేజ్ డీఎస్పీ, నాగ్‌లను చూసి అంతా నాటి కాలానికి వెళ్లిపోయారు. పాటలకు థియేటర్లో మోత మోగిపోయింది. అలా మన్మథుడు సినిమాను బాగానే సెలెబ్రేట్ చేసుకున్నారు ఫ్యాన్స్. అయితే సోషల్ మీడియా ఎప్పుడు ఎంత వేగంగా పని చేస్తుందో, అందులో నెటిజన్లు ఎంత షార్ప్‌గా ఉన్నారో చెప్పాల్సిన పని లేదు. ఏదైనా ట్యూన్ వస్తే.. అది ప్రపంచంలోని ఏ మూల నుంచి కాపీ కొట్టారో చెబుతున్నారు.. ఏదైనా ఒక షాట్, సీన్ పెడితే.. అది ఏ హాలీవుడ్ మూవీలోంచి తీసుకొచ్చారో క్షణాల్లో బయటపెట్టేస్తున్నారు. అలా సోషల్ మీడియా ద్వారా ఎన్నో విషయాలు బయటకు వస్తున్నాయి. తాజాగా మన్మథుడు సినిమాలోని పారిస్ సీన్, ఆ బ్లాక్ గురించి ఓ నిజం బయటకు వచ్చింది. ఆ సీన్ అసలు పారిస్‌లోనే జరగలేదట. ఆ ప్లేస్ పారిస్‌లోనే లేదట. అది ఆస్ట్రియాలో ఉందట. అంటే 20 ఏళ్ల క్రితం ఆస్ట్రియాను ప్యారిస్ అని చెప్పి జనాలను భలే మోసం చేసేశాడు నాగార్జున అండ్ టీం. నీళ్లంటే భయం, ఆ బ్రిడ్జ్ దాటను అని నాగార్జున అనే సీన్ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఆ బ్రిడ్జ్ ప్యారిస్‌లో లేదట. ఆస్ట్రియాలో ఉందట.

బుధవారం 20, సెప్టెంబర్ 2023
www.warangalvoice.net

# నిస్వార్థ సేవే చాంబర్ లక్ష్యం

**వజ్రోత్సవాల సందర్భంగా క్రీడా పోటీలు**

**చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి**

**ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్, సీపీ**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వ్యాపారులు, వ్యవసాయదారులు, పారిశ్రామిక వేత్తల నిస్వార్ధ సేవే ధ్యేయంగా, సమాజాభివృద్ధియే లక్ష్యంగా 75 సంవత్సరాలుగా చాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేస్తోందని అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి ప్రకటించారు. 1948లో వర్తక సంఘంగా స్థాపించబడిన వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వ్యాపారస్తులు, వ్యవసాయదారులు, పరిశ్రమ దారుల సేవలో 75 వసంతాలను పూర్తి చేసుకుని వజ్రోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా బుధవారం ఉదయం 10.30 గంటలకు ఓసిటీ ఇండోర్ స్టేడియంలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవ సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొందన్నారు. అందరి సహాయ సహకారాలతో ఈ వేడుకలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ప్రకటించారు. నిరంతరం ఏదో ఒక పనిలో తీరిక లేకుండా ఉన్న అందరికీ క్రీడలు ఒక ఆటవిడుపు అన్నారు. పోటీల్లో పెద్ద, చిన్న వివక్ష లేకుండా ఛాంబర్ వజ్రోత్సవ వేడుకలను మరచిపోలేని మధురస్మృతిగా నిలిచేందుకు ఛాంబర్ చేస్తున్న కృషికి తోడ్పాటు నందిస్తూ ఆనందాలు పంచుకుంటున్న సభ్యులందరికీ కృతజ్ఞతాభివందనములు తెలిపారు. ఈ సందర్భంగా ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ చాంబర్ వజ్రోత్సవ వేడుకల్లో మీ అందరితో కలిసి సంతోషాలను పంచుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలోనే భారత ఆర్థిక వ్యవస్థ మూడో స్థానంలో ఉన్నదని, ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ వ్యవస్థల స్థాపన ఊపందుకుందన్నారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా అభివృద్ధి చెందుతున్న వ్యాపార రంగాల్లో పాలుపంచుకోవాలని కోరారు. వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారుల సేవకే అంకితం కాకుండా వ్యవసాయదారులకు గిట్టుబాటు ధర కల్పించడంలో, వాతావరణ ప్రతికూల సమయాల్లో ప్రజలకు అండదండగా నిలుస్తూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొంటుందని కొనియాడారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ వరంగల్ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతూ ఛాంబర్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తదుపరి చాంబర్ కమిటీ ముఖ్య అతిథులను పూల బొకేలు, శాలువాలు, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ హోల్ సేల్ ట్రేడర్స్ కమర్షియల్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తోట జగన్నాథం సమక్షంలో ఎంజీఎంలో చాంబర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 93 మంది సభ్యులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మొగిలి చంద్రమౌళి, గౌరవ ప్రధాన కార్యదర్శి మడూరి వేద ప్రకాష్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లే సంపత్, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దిడ్డి కుమార స్వామి, కంభంపాటి కుమార స్వామి, కటకం పెంటయ్య, మాజీ గౌరవ ప్రధాన కార్యదర్శులు గోరంట్ల యాదగిరి, తోట నరసింహారావు, కరాని స్ప్రైసెస్ యజమాని రవి కరాని, కార్యవర్గ సభ్యులు కైలాస హరినాథ్, సుధాటి రాజేశ్వరరావు, గాజుల సుమన్, కంచ సంపత్, గౌరిశెట్టి శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ రాయిశెట్టి సత్యనారాయణ, సలహాదారులు భూపతి ప్రభాకర్, వెల్ది చక్రధర్, పుప్పాల యుగంధర్, చాంబర్ అనుబంధ సెక్షన్ల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, గుమస్తాలు, దడువాయి, హమాలి, కార్మిక సోదరులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# గౌడ గర్జనను విజయవంతం చేయాలి

**జాక్ చైర్మన్ బైరి రవికృష్ణ గౌడ్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక్కో శాసన సభ స్థానాన్ని కేటాయించాలని గౌడ జేఏసీ చైర్మన్ బైరి రవి కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని కాకతీయ గౌడ హాస్టల్ లో గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాధికారంలో గౌడల వాటా కోసం అక్టోబర్ 1న ఆదివారం హనుమకొండ ఆర్ట్స్, సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్స్ లో గౌడ గర్జన సభను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికైనా గౌడలు మేలుకొని రాజకీయ రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో హక్కులను కాపాడుకోవాలని కోరారు. భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి గీతా కార్మికులను సమన్వయం చేస్తూ గర్జనకు అధిక సంఖ్యలో హాజరయ్యేట్లు పనిచేయాలని పేర్కొన్నారు. చట్టసభల్లో గౌడల ప్రాతినిధ్యం పెరగాలని స్పష్టం చేశారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనవాని యాదగిరి గౌడ్ మాట్లాడతు గౌడ గర్జన సభతో అన్ని రాజకీయ పార్టీలకు భయం పట్టుకోవాలన్నారు. అడుక్కునే స్థాయి మానుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు కార్పొరేషన్ ఎన్నికల్లో గౌడలను అవమానించాయని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో గౌడ జేఏసీ నాయకులు తీగల జీవన్ గౌడ్, చిర్ర రాజు, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, మార్క రవి, గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్, జూలూరి రంజిత్, నారగోని స్వప్న మురళి, పంజల రాజు గౌడ్, పులి మోహన్, కునూరు రంజిత్, కాసాగోని అశోక్ గౌడ్, రామగాని సుధాకర్ గౌడ్, గట్టు యుగేందర్ గౌడ్, పంజలా మధు గౌడ్ పాల్గొన్నారు.

# రేపు ఉమ్మడి జిల్లాలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పర్యటన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గురువారం మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ తో కలిసి వరంగల్ ఉమ్మడి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం నగరానికి చేరుకోనున్న మంత్రి 8 గంటలకు వేయి స్తంభాల ఆలయంలోని రుద్రేశ్వర స్వామిని, 8.30 గంటలకు భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం పాత సెంట్రల్ జైల్ ఎదురుగా నిర్మించిన దేవాదాయ శాఖ సమీకృత భవన సముదాయాన్ని ఆయన ప్రారంభిస్తారు. కార్యక్రమం ముగియగానే మధ్యాహ్నం 12 గంటలకు మేడారం చేరుకుని, సమ్మక్క- సారలమ్మను దర్శించుకుంటారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. మేడారంలో రూ.2.15 కోట్ల వ్యయంతో 1500 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించనున్న దేవాదాయ శాఖ అతిథి గృహ భవన సముదాయానికి ఆయన భూమిపూజ చేయనున్నారు. రూ. 13.24 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు భూమి పూజ చేయనున్నారు. ఇందులో రూ. 6 కోట్లతో పరిపాలన భవనం, వీవీఐపీ గెస్ట్ హౌస్, రూ. 2 కోట్లతో డార్మిటరీ హాల్, రూ. 1.50 కోట్లతో పూజారి గెస్ట్ హౌస్, రూ. 1.06 కోట్లతో శుభధ మండపం, కన్నెపల్లిలో రూ.94 లక్షలతో సమ్మక్క, మరో రూ.94 లక్షలతో సారలమ్మ పూజ మందిరాలు, రూ.50 లక్షలతో జంపన్న వాగు పరిసర ప్రాంతంలో దేవాదాయ శాఖ స్థలంలో పాఠశాల భవన నిర్మాణ పనులకు పరిపాలనపరమైన అనుమతులు లభించిన నేపథ్యంలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నారు.

# ఎన్నికల్లో లబ్ధి కోసమే మహిళా బిల్లు

**టీపీసీసీ అధికార ప్రతినిధి సుధాకర్ గౌడ్**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో లబ్ది పొందేందుకే మహిళ బిల్లును తీసుకువస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఆరోపించారు. 2010లోనే సోనియా గాంధీ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం మహిళా బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టి మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నం చేశారన్నారు. దాదాపు పది సంవత్సరాల నుంచి పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఇన్ని రోజులు ఎందుకు మహిళా బిల్లు ప్రస్తావన తీసుకురాలేదో తెలియచెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీకి మహిళా బిల్లు పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. అందుకే ఇన్నాళ్ళు కాలయాపన చేసి ఎన్నికల ముందు హడావుడి చేయడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. దేశంలో ఒకవైపు జన గణన జరగకుండా నియోజకవర్గ పునర్విభజన చేయకుండా ఏ విధంగా మహిళా బిల్లు ప్రవేశ పెట్టాలనుకున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన చేయాలని ఉన్నా ఎందుకు చేయలేదో వారికి తెలుగు రాష్ట్రాల పైన ఉన్న శ్రద్ధ కనబడుతోందన్నారు. బీజేపీ కపట ప్రేమ దేశ ప్రజలందరికీ అర్థమయిందని సుధాకర్ గౌడ్ అన్నారు.

# ఉచితంగానే డిజిటల్ హెల్త్ కార్డులు

**వరంగల్ సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు సాదుల పూర్ణచందర్**



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ డిజిటల్ హెల్త్ కార్డులను ఉచితంగానే అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేర్కొంటున్నా కొందరు మీసేవ, ఆన్ లైన్, సీఎస్ సీ సెంటర్ ప్రతినిధులు అందిన కాడికి దండుకుంటున్నారని వరంగల్ సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షులు సాదుల పూర్ణచందర్ ఆరోపించారు. ఆన్లైన్ పేరుతో రూ.50 నుంచి రూ.100వరకు వసూలు చేస్తూ ఆర్థిక, సామాజిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ఆశా వర్కర్లు, రేషన్ డీలర్లకు కూడా ఉచితంగా చేయమని వర్క్ ఆర్డర్ చెబుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. కొంతమంది సీఎస్ సీ సెంటర్, ఇతర సర్వీసుల పేర్లు చెప్పుకొని సామాన్యుడి రక్తం తాగుతున్నారని ఆగ్రహించారు. ఈ దేశంలో అత్యంత దోపిడీకి గురవుతున్న సామాన్యుడిపై ఇకనైనా ప్రభుత్వ, ప్రజా సంఘాలు నిఘా పెట్టాలన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల సేవకులు, మేధావులు, విద్యావంతులు, నీతివంతులైన రాజకీయ నాయకులు ఈ దుర్మార్గాన్ని అరికట్టాలని ప్రజా గొంతుకలు ముందుకు వచ్చి ఈ దుష్టులకు శిక్షపడేలాగా చేయాలని కోరారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com